
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## భవానీమాత దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో ఆదివారం భవాని మాత అమ్మవారి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హనుమాన్ దేవాలయ ఆవరణలో భవానీ యూత్ ఆధ్వర్యంలో అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య ప్రత్యేక పూజలు చేసి పునాధి వేశారు. కౌన్సిలర్ చిలూకూరి హేమలత గోపాల్‌రెడ్డి, నాయకులు పాశం నర్సింహ్మారెడ్డి, సిహెచ్. సుధాకర్‌రెడ్డి, యూత్ సభ్యులు సిహెచ్.అనిల్‌రెడ్డి, సిహెచ్.రవికాంత్‌రెడ్డి, ఎల్.లక్ష్మణ్, సిహెచ్.సురేందర్‌రెడ్డి, బి.చంద్ర మోహన్‌రెడ్డి, కె.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



కొండాపూర్‌లో గుడి నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న నాయకులు

## మంత్రికి అభినందనలు తెలిపిన చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయంలో తన ఛాంబర్‌లో ఆసీనులైన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతనంగా ప్రారంభించబడిన తెలంగాణ సచివాలయంలో మంత్రి మల్లారెడ్డి తన ఛాంబర్‌లో ఆదివారం ఆశీనులయ్యారు. ఛాంబర్‌లో ఆశీనులైన అనంతరం మంత్రిని పోచారం మున్సిపల్ చైర్మన్ కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. చైర్మన్ వెంబడి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.అక్రం అలీ,నాయకులు రాఘువేందర్‌రెడ్డి తదితరులున్నారు.



తెలంగాణ సచివాలయంలో మంత్రి మల్లారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి



సచివాలయంలో మంత్రి సబితాఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



నూతన సచివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్, పలువురు జిల్లా నాయకులు

## నూతన సచివాలయం భవన ప్రారంభోత్సవంలో
# పాల్గొన్న ప్రముఖులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ నూతన సచివాలయం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్‌తో పాటు పలువురు జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు పాల్గొన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి టిఎన్‌జిఓస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ ఆధ్వర్యంలో పలువురు జిల్లా నాయకులు నగరంలో జరిగిన నూతన సచివాలయం భవన ప్రారంభోత్సవం కార్యక్రమంకు వెళ్లి పాల్గొనటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సచివాలయ భవన నిర్మాణం విషయంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని అమలు చేశారని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు దేశంలో ఎక్కడ లేని విధంగ గౌరవం ఇచ్చేందుకు సిఎం కెసిఆర్ కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులందరికి, ఆశయాలకు ప్రతీక సచివాలయం నుంచి పరిపాలన, సంస్కరణలు,సుపరిపాలన జరిగి అమరవీరుల ఆకాంక్షలను నెరవేరుస్తాయన్నారు. సచివాలయం నిర్మాణం చారిత్రాత్మక కట్టడం తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి ప్రతిబింబం అని అన్నారు. సచివాలయంలో కొలువుధీరిన మంత్రులు టి.హరీశ్‌రావును, శ్రీనివాస్‌గౌడ్‌ను జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్, జిల్లా నాయకులు కలిశారు. దీనిలో రాష్ట్ర టిఎన్‌జిఓస్ అధ్యక్షులు మామిండ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్‌లతో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్, కలెక్టరేట్ యూనిట్ జేమ్స్‌దాస్, ఘట్‌కేసర్ యూనిట్ అధ్యక్షులు శేషసాయి, గిరికాంత్ తదితరులు పాల్గొన్నారు.

### సచివాలయ ప్రారంభోత్సవంలో మంత్రులను కలిసిన ఎమ్మెల్యే

**కొడంగల్,ఏప్రిల్ 30ప్రభాతవార్త :**
తెలంగాణా రాష్ట్ర నూతన సచివాలయ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.ఆది వారం హైద్రాబాద్‌లో అట్టహాసంగా నిర్వహించిన సచివాలయ ప్రారంబోత్సవ కార్యక్రమం అనంతరం నూతన సచివాలయంలో కొలువుదీరిన మంత్రులను వారి వారి ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, మంత్రి ఎర్రవెల్లి దయాకర్‌రావులను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం చాలా గొప్ప విషయమన్నారు. మంత్రులను కలిసిన వారిలో ఎమ్మెల్యే వెంట కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మాజీ జడ్పీటీసీ బాల్‌సింగ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ సమస్య తీర్చడం లేదని కౌన్సిలర్ నిరసన

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా తన వార్డులో వరదనీటి సమస్య పరిష్కరించడం లేదని మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి ఆందోళనకు దిగారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయం ముందు బైఠాయించి తన నిరసనను వ్యక్తం చేశారు. వర్షం వస్తే పలు ఇళ్లలోకి వరదనీరు వస్తుండంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈసమస్యను పలుసార్లు తెలియజేసినా మున్సిపల్ అధికారులు, చైర్‌పర్సన్ శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో చెత్త వాహనం అందుబాటులో లేక పారిశుద్యం, దోమల బెడద నెలకొందని, చైర్‌పర్సన్ తన 16వ వార్డులో చెత్త వాహనాన్ని వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్‌లో కౌన్సిలర్‌కు విలువ లేదని చైర్‌పర్సన్ ఏకపక్ష విధానాలతో తమకు కనీస గౌరవం లేకుండా పోయిందని ఆమె వాపోయారు. అత్యవసరపనులు చేయాలని సీడిఎంఏ ఆదేశించినప్పటికి డ్రైనేజీ సమస్యపై శ్రద్ద చూపడం లేదని, మంత్రి శంకుస్థాపన చేసిన పనులు కూడా ప్రారంభించడం లేదని ఆమె ఆరోపించారు. చైర్‌పర్సన్ తన కుర్చీ కాపాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తుందేగాని ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని తన వార్డుపై వివక్ష పూరితంగా వ్యవహరిస్తుందని కౌన్సిలర్ రమాదేవి ఆరోపించారు. సమావేశం నుంచి బయటకు వచ్చి బైఠాయించగా వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు అంజనేయులు, అనురాధ, అంజనేయులు, వసంత, నర్సింగ్‌రావు, కోఆప్షన్‌సభ్యులు శౌకత్‌మియాలు వచ్చి ఆమెను సముదాయించి తిరిగి సమావేశం హాలులోకి తీసుకువెళ్లారు.

## కార్మికుల సంక్షేమానికి అంబేద్కర్ ఎనలేనికృషి



అంబేద్కర్ విగ్రహం ముందు రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేస్తున్న వివేకానంద యూత్, పీబీఐ సభ్యులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 107వ వారం నిత్య పూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడ వివేకానంద యూత్ అధ్యక్షులు ఎం.శ్రీశైలం, ఉపాధ్యక్షులు ఎం.ఉపేందర్, ప్రధానకార్యదర్శి బి.హరి, కోశాధికారి ఎ.కొండల్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా వివేకానందయూత్, పీబీఐ సభ్యులు భారత రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేశారు. ప్రపంచకార్మిక దినోత్సవం పురస్కరించుకొని అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులకు హక్కులు కల్పించాల్సిన అవసరముందన్నారు. అంబేద్కర్ దేశంలోని కార్మికులకు 14 గంటలుగా ఉన్న పనివేళలను 8 గంటలకు తగ్గించారని, పారిశ్రామిక వివాదాల చట్టం-1947లో రూపొందించారని, 1948లో కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు కల్పించారని కొనియాడారు. సామాజిక స్వేచ్ఛను సాధించనంతకాలం, చట్టం ద్వారా ఏస్వేచ్ఛను అందించినా ప్రయోజనం ఉండదని అంబేద్కర్ మాటలను విష్ణువర్ధన్ సూక్తిగా చెప్పాడు. ఈకార్యక్రమంలో గంగపుత్రసంఘం అధ్యక్షులు కె.నర్సింగ్‌రావు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు సగ్గు శివకుమార్, సయ్యద్ షర్ఫుద్దీన్, చందు, బాలానగర్ గణేశ్‌గౌడ్, జి.అంజయ్య, కె.మహిపాల్, వెంకటేశ్వరరావు, సచిన్, సాయిచరణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కేశవరంలో ఘనంగా శ్రీబాలాజీ
# వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



**శామీర్‌పేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
కేశవరంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగ కన్నుల పండుగగా జరిగింది. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బి.మైసయ్యయాదవ్,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీస్వామి వారి కల్యాణోత్సవం ఘనంగ జరిగింది. పలువురు దంపతులు ఈ కల్యాణోత్సవంలో సాంప్రదాయబద్దంగ భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దీనిలో భాగంగ శ్రీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొని తరువాత శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగ బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కల్యాణోత్సవంలో పాల్గొని ఆ తరువాత ఆలయంలో శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బి.మైసయ్యయాదవ్ బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌ను సన్మానించి సత్కరించారు. ఈ కల్యాణోత్సవం సందర్భంగ నక్క ప్రభాకర్‌గౌడ్ భక్తుల కోసం స్వయంగ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కల్యాణోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌గా బొమ్మలపల్లి మైసయ్యయాదవ్, కమిటీ సభ్యులు కోవూరి అశోక్, ఉడుతల కృష్ణాగౌడ్, మూడ్ సావిత్రి, బాకారాం నాగరాజు, గువ్వల రమేశ్, పూజారి నందగిరి ఉపేందర్ రావు, కేశవరం గ్రామ ఎంపిటిసి సభ్యులు జి.హన్మంతరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ రాంరెడ్డి, బాలాజీ కళాశాల చైర్మన్ కె.మధుసూ దన్‌రెడ్డి, లక్ష్మాపూర్ సర్పంచు సింగం అంజనేయులు, మండల బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు జి.హరిమోహన్‌రెడ్డి, వి.మురళీ గౌడ్, భూమేశ్‌గౌడ్, సంజీవగౌడ్, చిత్తం, స్వామి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, బి.నర్సింలుయాదవ్, కె.విశ్వేశ్, మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్, మండల, గ్రామాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం సందర్భంగా పాల్గొన్న బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్,పాల్గొన్న చైర్మన్, నాయకులు,భక్తులు తదితరులు, అంతర్ చిత్రంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు,భక్తులు

## మోకిలలో 3.5,5కె రన్ శారీరన్ విజయవంతం



రన్ నిర్వహిస్తున్న మహిళలు, విద్యార్థులు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండలంలోని మోకిలలో శారీరన్ ఆదివారం నిర్వహించారు. మోకిల రైతువేధిక నుండి 3.5కె, 5కె శారీరన్, బ్రేకింగ్ వారియర్స్ విత్ స్టైల్ పేరుతో మహిళలు, పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ రన్ నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈసందర్భంగా సామాజిక కార్యకర్త తిమ్మయ్యగారి వాణి, ప్రతిమ, ఆదిత్య మాట్లాడుతూ... మంచి శారీరక, మానసిక ఆరోగ్యానికి మహిళలకు ప్రతిరోజు పరుగు ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహిళలందరిని అభినందించారు.

# వార్డులకు ప్రాధాన్యతతో నిధుల కేటాయింపు

**-ఏలాంటి వివక్ష లేదు..రమాదేవి ఆరోపణలు తగదు**
**-ఎన్‌ఎఫ్‌సీ వరద సమస్య 30 ఏళ్లదే**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** వార్డులకు నిధుల కేటాయింపులో ఏలాంటి వివక్ష చూపడం లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని యాదవ్ స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో ఆమె కౌన్సిలర్లతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు వార్డుల్లో అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను ఆమె వెల్లడించారు. 2వ వార్డు కౌన్సిలర్ రమాదేవి నిధులు ఇవ్వడం లేదని, డ్రైనేజీ సమస్య తీర్చడం లేదంటూ అనవసరంగా ఆరోపణలు చేస్తూ బైఠాయించి నిరసన తెలుపడం సమంజసంగా లేదన్నారు. 2వ వార్డుకు ఇప్పటి వరకు రూ1.60 కోట్లు మంజూరు చేయగా ఇప్పటి వరకూ రూ.96.54 లక్షలతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని, ఆరులక్షల పనులు ప్రగతిలో ఉన్నాయని మరో రూ.57.50 లక్షల పనులు చేపట్టవలసి ఉందని ఆమె పేర్కొన్నారు. ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో రోడ్డు మీదుగా వచ్చే వరద డ్రైనేజీ సమస్య గత 30 ఏళ్లుగా ఉందని కౌన్సిలర్ రమాదేవి విజ్ఞప్తి మేరకు పది లక్షలతో వర్షం నీరు ఇళ్ల లోకి రాకుండా పైపులైను ఏర్పాటు చేశామని, గతంలో గ్రామపంచాయతీ వేసిన డ్రైనేజీ లైను పైపులు మార్చి పెద్ద సైజ్ పనులు ఏర్పాటు చేశామని తెలిపారు. పైపులైను వేస్తే వరద సమస్య తీరుతుందని కౌన్సిలర్ చెప్పడంతోనే డ్రైన్ వేశామని ఇప్పుడు వృధా అయ్యిందని వర్షం కురిస్తే మళ్లి సమస్య తీరడం లేదని తమపై వ్యక్తిగత ఆరోపణలు చేయడంలో అర్థం లేదని ఆమె పేర్కొన్నారు. చెత్త వాహనాన్ని మున్సిపల్‌లో పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని చెత్త సేకరిస్తున్నామని 2వ వార్డుకు కేటాయించలేదని, నిధులు కేటాయింపులో ఏలాంటి వివక్ష చూపడం లేదని అన్ని వార్డులో ప్రాధాన్యత, అత్యవసరాన్ని బట్టి పనులు చేపడుతున్నామని రాజకీయ విమర్శలు చేయకుండా అభివృద్ధికి సహకరించాలని చైర్‌పర్సన్ సూచించారు.



పాలకవర్గం ఏర్పడిన నాటి నుంచి వార్డులకు కేటాయించిన నిధులు వివరాలను ప్రదర్శిస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్



మాజీ స్పీకర్ మీరకుమార్‌కు ఘనస్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

## మాజీ స్పీకర్ మీరకుమార్‌కు ఘనస్వాగతం

**షాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మాజీ లోకసభ స్పీకర్ మీరకుమార్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధి పామెన భీం భరత్ ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ భార్గవరామ్, నరేడ్లగూడ మాజీ సర్పంచ్ రవి, కేసారం, మాజీ సర్పంచ్ చెన్నయ్య, జిల్లా ఎస్సీసెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, చెవిటి రవీందర్, బండి ప్రభాకర్, సుదర్శన్, ఎర్రవల్లి నర్సింలు, ప్రవీణ్‌కు మార్, నరేందర్, రాంచెందర్, మహేందర్, రమేష్, వినయ్, ఆంజనేయులు, దోస్వాడ సుదర్శన్, ఆనంద్, జంగయ్య, కుమ్మరిగూడ యాదయ్య, తాళ్లపల్లి బాల్‌రాజ్, వెంకటేష్, కృష్ణ, శేఖర్ తదితరులు ఉన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే

## ఘనంగా మల్లన్న జాతర మహోత్సవం

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండలం గోపులారం గ్రామంలో ఆదివారం జరిగిన మల్లన్న జాతర మహోత్సవములు రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## అవినీతి ఎమ్మెల్యేల చిట్టాను విడుదల చేయాలి

**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా**

**షాద్‌నగర్, ఏప్రిల్ 30, (ప్రభాతవార్త) :** దళిత బంధు పథకం అందించడంలో అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేల చిట్టాను ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే బహిర్గతం చేయాలని ఆదివారం షాద్‌నగర్ ముఖ్యకూడలీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింహ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళిత బంధు పథకం అమలు చేయాలంటే ఒక్కో ఎమ్మెల్యే సుమారు 2 నుంచి 3 లక్షల వరకు వసూలు చేశారని స్వయంగా ప్రకటించారని, అలాంటి ఎమ్మెల్యేల చిట్టా బయట పెట్టి పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వయంగా ముఖ్యమంత్రే అవినీతి జరిగిందని తెలిపారు కాబట్టి హైకోర్టు సుమోటోగా కేసు తీసుకోవాలని అన్నారు. ఎన్నో కేసుల్లో సుమోటోగా స్వీకరించిన హైకోర్టు దళిత బంధు విషయంలో సహితం ముఖ్యమంత్రి పేర్కొన్న విషయం సుమో టోగా స్వీకరించి అవినీతి ఎమ్మెల్యేలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశోక్‌మాదిగ, శ్రవణ్‌కుమార్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, పాండు మాదిగ, రాములు మాదిగ, వినోద్ మాదిగ, నరేందర్ మాదిగ పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీకి తరలివెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

**కొడంగల్,ఏప్రిల్ 30ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీకి కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువజన కాంగ్రేస్ నాయకులు,రేవంత్‌మిత్ర మండలి సభ్యులు భారీగా తరలివెళ్ళారు.ఆదివారం నిర్వహించిన నిరుద్యోగ నిరసనే ర్యాలీకి ముఖ్య అతిధిగా టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు హజరువుతున్నందున కొడంగల్ పట్టణానికి చెందిన రేవంత్‌మిత్ర మండలి కొడంగల్ ఇంచార్జ్ సయ్యద్ హబీబ్, సయ్యద్ హమీద్,మైనార్టీ పట్టణ అద్యక్షులు ఎండీ.సిరాజ్,ఉపాద్యక్షులు ఎంఎ.కలీం, సయ్యద్ అశ్వాక్ తదితరులు వివిధ వాహనాల్లో మహబుబ్‌నగర్‌కు తరలివెళ్ళారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవిమాత జయంతి ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారి పల్లకిసేవ ఊరేగింపు**

**కొడంగల్,ఏప్రిల్ 30ప్రభాతవార్త**
శ్రీవాసవిమాత జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం అద్వర్యంలో అమ్మవారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా వాసవిమాతను విశేష అలంకరణలతో పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయం నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా నగరేశ్వరస్వామి ఆలయం వరకు వాసవిమాత పల్లకి ఉత్సవం నిర్వహించారు.ఊరేగింపులో ఆర్యవైశ్య మహిళ సంఘం సభ్యులు దారిపొడువునా కోలాటం ఆడుతూ ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో నగరేశ్వరస్వామికి అభిషేకం పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం అమ్మవారికి కుంకుమ అర్చన,ఓడిబియ్యంతో పాటు అభిషేక పూజలు నిర్వహించారు.దీపాలంకరణకు సంభందించిన పోటీలు నిర్వహించడంతో అందులో కట్కం సవితకు ప్రధమ బహుమతి,అన్నారం స్వాతికి ద్వితీయ బహుమతిని అందించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం,వాసవి సంఘం సభ్యులు కొత్త ఎల్లయ్యగుప్త,కట్కం శివకుమార్‌గుప్త,నందారం ప్రశాంత్,నందారం శ్రీనివాస్,కొత్రికె లక్ష్మీనారాయణగుప్త,అన్నారం మురళి తదితరులు పాల్గొన్నారు.



వాసవిమాత అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు



సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ పాండు రంగారెడ్డి,తదితరులు

## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**-సర్పంచ్ పనితీరుపై గ్రామస్థులు హర్షాతిరేకం**

**నందిగామ ఏప్రిల్30,ప్రభాతవార్త :** నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలోని సంఘిగూడలో ఆదివారం జిపి నిధుల తో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ పాండురంగారెడ్డి ప్రారంభించారు.వార్డు సభ్యులు సూక్యానాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడారు... మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తండాలను ,సంఘిగూడల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉప సర్పంచ్ తండ్రి నర్సింలు,మాజీ వార్డు సభ్యులు జంగయ్య, శ్రీను,నాయకులు రామ్లునాయక్,మల్లేష్,రాములు, జంగయ్య, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మనకి బాత్ తిలకించిన బుక్క వేణుగోపాల్



నరేంద్రమోడీ మనకి బాత్‌ను తిలకిస్తున్న బిజెపి నేతలు

**శంషాబాద్ ఏప్రిల్30,ప్రభాతవార్త :** భారత ప్రధానమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న మనకి బాత్ 100వ ఎపిసోడ్ సందర్భంగా నర్కుడ గ్రామంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు కనకమామిడి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష టివి ప్రసార కార్యక్రమాల్లో బుక్క వేణుగోపాల్ పాల్గొని తిలకించారు. ప్రధానమంత్రి చేపట్టిన మనికి బాత్ కార్యక్రమం ద్వారా ప్రజల మనసులో ఉన్న వాటిని తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రధాన మంత్రి నిర్ణయాలు తీసుకోవడం ఎంతో అభినందనీయమని బుక్క వేణుగోపాల్ పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యంపొందిన మన్ కీ బాత్ కార్యక్రమం 100 ఎపిసోడ్ల వరకు రావడం నిజంగా అభినందనీయమని అన్నారు.ప్రధానమంత్రి హోదాల్లో ఉంటూ సామాన్య ప్రజలతో నేరుగా మాట్లాడడం ఆయనకు మాత్రమే చెల్లిందని వివరించారు.కార్యక్రమంలో మండల బిజెవైఎం అధ్యక్షుడు జూకల్ ఎంపిటిసి బుక్క ప్రవీణ్ కుమార్,నర్కుడ సర్పంచ్ సునీగంటి సిద్దులు,ఎంపిటిసి గౌతమి అశోక్,మండల బిజెపి ఉపాధ్యక్షుడు బూరుకుంట సంజీవ,మండే కుమార్ యాదవ్,కనకమామిడి విష్ణు ముదిరాజ్,బురుకుంట నాగేష్ గౌడ్,పులిమామిడి శ్రీకాంత్,మేడిబాయి శ్రీనివాస్,పర్వతం వినోద్,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోయిన వారికి స్థలం కేటాయిస్తాం : ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను కలిసిన బాధితులు

**తలకొండపల్లి ఏప్రిల్30,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణంలో సొంత ఇండ్లు కోల్పోయిన తలకొండపల్లి గ్రామస్తులకు స్థలాలు కేటాస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఆదివారం ఇండ్లు కోల్పోయిన బాధితులు ఎమ్మెల్యేను కలవడంతో ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సొంత ఇంటి స్థలాన్ని మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పద్మ నర్సింహ ముదిరాజ్,సత్య,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడా రంగంలో రాణించాలి



యువతకు క్రికెట్ కీట్‌ను అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి ఏప్రిల్30,ప్రభాతవార్త :** యువత క్రీడా రంగంలో రాణించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ యువతకు క్రికెట్ సామాగ్రిన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....యువతకు తగిన ప్రోత్సహం కల్పిస్తూ వారిలోని ప్రతిభను వెలికి తీసి వారిని ఉన్నత క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనేదే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత సభ్యులు,యువత,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను వెంటనే సస్పెండ్ చేయాలి

**తలకొండపల్లి ఏప్రిల్30,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దళితబంధు పేరుతో చేస్తున్న అవినీతికి నిరసనగా ఎమ్మార్పిఎస్,ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కిరన్ పూలే మాదిగ మాట్లాడుతూ.....దళితబంధు పథకంలో 2 నుండి 3లక్షల రూపాయల లంచం తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను ముఖ్యమంత్రి కెసిఆర్ బహిర్గతం చేయాలని,దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు నారాయణ మాదిక,కిరణ్ మాదిగ,ప్రహ్లద్ మాదిగ,రాజు,శివ,సురేష్, ఉపేందర్, అనిల్,సందీప్,సన్ని,తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎమ్మార్పిఎస్, ఎంఎస్ఎఫ్ సంఘాల నాయకులు



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

## మోడీ మన్‌కీ బాత్‌ను వీక్షించిన ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 30, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ 100 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరై కార్యకర్తలతో కలిసి వీక్షించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రధాన మంత్రి రేడియో ద్వారా ప్రజలతో సంభాషిస్తూ వారిని దేశాభివృద్ధిలో భాగస్వామ్యులను చేస్తున్నాడని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సామాన్యులతో మాట్లాడి వారికి స్ఫూర్తినిచ్చే విషయాలను వెల్లడిస్తూ దేశ పౌరులను ప్రభావితం చేస్తున్నాడని అన్నారు. ఎంపీపీతో పాటు శక్తి కేంద్రం ఇంఛార్జీ సందీప్, బూత్ అధ్యక్షుడు భాను యాదవ్, నాయకులు సాయిలు, రాజా రామోజీ, మాజీ ఎంపీటీసీ వై. లక్ష్మారెడ్డి, వై. మచ్చేందర్ రెడ్డి, వై. సదానందా రెడ్డి, నర్సింహ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, మచ్చ శ్రీను, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌కు చెందిన లబ్ధిదారుకు సిఎం ఆర్ఎఫ్ చెక్కును ప్రజాప్రతినిధులు అందజేశారు. 1 వవార్డు కొండాపూర్‌కు చెందిన ఎన్.దివ్యరాణి కూతురు శ్వాసకోశ వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. వైద్యచికిత్స బిల్లు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు మం త్రి మల్లారెడ్డి సహకారంతో సీఎం ఆర్ఎఫ్ నుంచి రూ.25,000లు మంజూరు కావడంతో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో దివ్యరాణికి అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, అంజనేయులు, కోఆప్షన్ సభ్యులు శౌకత్‌మియా, మాజీ ఎంపిటిసి గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి ఆర్థికసాయం



చౌదరిగూడలో మృతుల కుటుంబాలకు ఆర్థికసాయ ం అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి, నాయకులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** చౌదరిగూడలో అనారోగ్యంతో మృతిచెందిన ముగ్గురు కుటుంబాలకు రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి ఆర్థికసాయం అందించారు. చౌదరిగూడకు చెందిన చిందం లక్ష్మమ్మ, ఏనూతల శోభ, వెంకటాద్రిటౌన్‌షిప్ హరిసాయినగర్‌కు చెందిన శ్యామలలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈమేరకు మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా వచ్చిన ఆర్థికసాయాన్ని సర్పంచ్ బైరు రమాదేవితో పాటు నాయకులు వెళ్లి మూడు కుటుంబాలకు అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5,000ల చొప్పున మొత్తం రూ.15,000లు మృతుల కుటుంబసభ్యులకు అందించి పరామర్శించారు. వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంద స్వామిదాస్, కోఆప్షన్‌సభ్యులు అల్వాల వెంకటేశ్, గ్రామబీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, నాయకులు కృష్ణయాదవ్, ప్రమోద్‌కుమార్, సత్య, మల్లారెడ్డి ట్రస్టు ప్రతినిధి వేణుగోవిందుడు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులుగా లక్ష్మణ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా కటిక ం లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈమేరకు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ పుటం పురుషోత్తంరావు ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ మున్నూరుకాపు కులస్తుల సమస్యలపై చురుకుగా పనిచేస్తుండటంతో ఆయనకు మండల బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనను సంఘం మండల అధ్యక్ష పదవిలో నియమించినందుకు రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తంకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం నాయకులందరితో సమన్వయంతో పనిచేస్తూ హక్కుల సాధనకు, సంఘ బతోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కొర్రెముల మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, నాయకులు ఆకుల మురళీ, కృష్ణ, సంతోష్, శేఖర్, అచ్చుత్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మరింత దగ్గరగా ఎంపీ

**మండలంలో ఎంపీ, క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం**

**ప్రజల వద్దకే నేను అనే ఉద్దేశంతో ఆ కార్యాక్రమం**



సతీమణితో పూజలు చేస్తున్న ఎంపి రంజిత్‌రెడ్డి

**మొయినాబాద్, ఏప్రీల్ 30, ప్రభాతవార్త :** చేవెళ్ల నియోజకర్గ ప్రజలకు మరింత దగ్గరగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, అందుబాటులో ఉండబోతున్నారు, మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామ రెవెన్యూలో నూనత క్యాంప్ కార్యాలయం ఏర్పాటుచేసి అదివారం ఓ మంచి ముహూర్తంలో డా.రంజిత్ రెడ్డి సతిమణి తో పాటు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్బంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రజల కు త్వరలో మరో నూతన ఎంపీ క్యాంప్ కార్యాలయం అందుబాటులోకి వస్తుందని చేవెళ్ల పార్టమెంట్ సభ్యులు డా. గడ్డం రంజిత్ రెడ్డి తెలిపారు, ఈ మేరకు మొయినాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆయన సతిమణి సీతారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, చవెళ్ల నియోజకవర్గ ప్రజలు రోజు తనను కలవడానికి హైద్రాబాద్‌లోని తన ఆఫీస్‌తో పాటు, మరింత అందుబాటులో ఉండడానికి, ప్రజలకు దెగ్గరగా ఉండే ఉద్దేశంతో ఈ నూతన కార్యాలయం క్యాంప్ త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు, ప్రతి ఒక్కరు హైద్రాబాద్‌లోని నా క్యాంప్ కార్యాలయానికి రావాలంటే చాల సమయం పడుతుందని, ప్రజలను నన్ను కలువాలంటే పెందలకడిన లేచి రావాల్సిన పరిస్దితి ఉందని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు దెగ్గరగా ఉండి, నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రజల వద్దకే పాలన అనే సిద్దాంతంతో ఈ క్యాంప్ కార్యాలయం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు, త్వరలోనే క్యాంప్ కార్యాలయం అందుబాటులోని వస్తుందని, ప్రజలకు అందుబాటులోకి రాగనే ప్రతి ఒక్కరికి నియోజకవర్గ ప్రజలకు అందరికి తెలియజేస్తానన్నారు.

## డిజిటల్ కార్యక్రమం మాన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ లైవ్

**షాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :**

భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ మన దేశ ప్రజలతో మమేకమై చర్చించే ఏకైక డిజిటల్ కార్యక్రమం మాన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ లైవ్ కార్యక్రమంలో షాబాద్ దళిత బస్తీలో ప్రజలతో మమేకమై వీక్షించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తులసి విజయ్‌కుమార్,మండల అధ్యక్షులు కిరణ్‌కుమార్, పోలింగ్ బూత్ అధ్యక్షులు జక్కని శేఖర్, లంబడి నరేష్, విజయ్‌కుమార్, మల్కాపురం విజయ్, నాయకులు శివకుమార్, చేగూరి ఆనంద్‌లు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి నరేంద్రమోడి మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు మారుతీ కిరణ్ బూనేటి,మండల పార్టీ అధ్యక్షులు అనీల్ తదితరులు

## పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

**బిజెపి రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్ బూనేటి**

**పూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్ బూనేటి పిలుపు నిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీబాత్ 100వ భాగాన్ని ఆదివారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామ ప్రధాన కూడలిలో స్క్రీన్‌పై పార్టీ కార్యకర్తలతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి గ్రామాభివృద్ధికోసం కేంద్రం నిధులను కేటాయించిందని వివరించారు.ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేవిధంగా కృషి చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ శివారులో ఉన్న గండ్లె మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జాజుల అనీల్ ముదిరాజ్,జిల్లా నాయకులు రవీందర్,బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మనోహర్‌గౌడ్,రాజేష్‌గౌడ్,అంజనేయులు,మండల పార్టీ నాయకులు రాఘవేందర్‌గౌడ్,శేఖర్,రాజు,శివశంకర్,రాఘవేందర్,శ్రీను,అనీల్‌కుమార్,శ్రీనివాస్,నర్సింలు,గోవర్ధన్,రమేష్,శ్రీకాంత్,ఆయా గ్రామాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో విద్యను అభ్యసించేందుకే వేసవి పఠన శిబిరం



ప్రాథమిక పాఠశాలలో వేసవి పఠన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు

**పూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** వేసవి పఠన శిభిరం ద్వారా విద్యార్థులు వేసవిలో విద్యను అభ్యసించేందుకు వీలు కలుగుతుందని ప్రధానోపాధ్యాయులు మధు పేర్కొన్నారు.ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో వేసవి పఠన శిభిరం (సమ్మర్ క్యాంప్)ను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా విద్యాభ్యాసనపై దృష్టిని మళ్లించేదుకు ఉపాధ్యాయుల చొరవ,పిల్లల తల్లిదండ్రుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఎస్ఎంసి చైర్మన్ సత్యనారాయణ, గ్రామ పెద్దలు అబ్జల్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కడ్మూరులో పాముకాటుకు గురై వ్యక్తి మృతి

**పూడూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** పొలంలో పనిచేస్తుండగా ఓవ్యక్తి పాముకాటుకు గురై మృతిచెందిన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామానికి చెందిన కొమరబండ మొగులయ్య (59)అనే వ్యక్తి శనివారం మధ్యాహ్నం తన సొంత పొలంలో జొన్న పంట కోస్తుండగా ప్రమాదావశత్తు పాము కాటుకు గురైయ్యాడు.ఈ విషయాన్ని గమనించిన మొగులయ్య కుటుంబీకులు, స్థానికులతో కలిసి చికిత్స నిమిత్తం వికారాబాద్‌లోని ఆసుపత్రికి తరళించారు. అక్కడ చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతిచెందాడు.దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కడ్తాల్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో నీలాల శేఖర్ భార్య అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు తాటిపర్తి ఈశ్వర్‌యాదవ్ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గతకొన్ని రోజులక్రితం చనిపోయిన ముస్లిం సోదరుడు అమడెల్లి కుటుంబానికి క్వింటాల్ బియ్యం తనవంతు సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కెఎంగౌడ్, రామకృష్ణ, మహేష్, శ్రీశైలం, గిరి, స్థానిక రజకసంఘం సభ్యులు జగన్, తిరుపతయ్య, వెంకటేష్ పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా వాసి కన్యకా పరమేశ్వరిదేవి జయంతి వేడుకలు

**కడ్తాల్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి అని జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప శ్రీనివాస్ గుప్తా, డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ ఛైర్మన్, కడ్తాల్ మండల ఆర్యవైశ్య సంం అధ్యక్షులు గంప వెంకటేష్‌గుప్తా అన్నారు. కడ్తాల్ పట్టణ కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవగుప్తా సత్యనారాయణ, ఎఎంసి డైరెక్టర్ శ్రీనివాస్‌గుప్తా, ఉపాధ్యక్షులు బికుమాండ్ల రాంచంద్రగుప్తా, యువజన సంఘం అధ్యక్షులు వీరేంద్రగుప్తా, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు రవిగుప్తా, వీరేష్,వంశీ, అరుణ్,చరణ్, రానుంతల సర్పంచ్ సోనాశ్రీను తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జయంతి వేడుకలు పాల్గొన్న గంప వెంకటేష్, గంపశ్రీను



ఎన్నికైన బృందావన్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు

## బృందావన్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా డాక్టర్ రామకృష్ణ**

**శంషాబాద్ ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** శంషాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ రామకృష్ణారావు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, ఉపాధ్యక్షుడిగా రవి కుమార్,కోశాధికారిగా రవిచంద్ర,ఉప కార్యదర్శిగా వినయ్, సలహాదరుగా పార్థసారథి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా జ్ఞానేశ్వర్ అరుణ్ కుమార్, దేవేందర్, సత్యనారాయణ ఆంజనేయులు,కోర్ కమిటీ సభ్యులుగా సాయి కుమార్,రమేష్, కోటేష్, శ్రావణ్ కుమార్,చంద్రశేఖర్,ఎన్నికయ్యారు.

## అవుశాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్ సల్మాన్ ఖాన్

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని అవుశాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్ సల్మాన్ ఖాన్‌ను నియమిస్తూ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మేడబోయిన జంగయ్య ముదిరాజ్‌ను తొలగించి షేక్ సల్మాన్ ఖాన్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. నియమాకపు పత్రాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా ఎంపిక చేయబడిన షేక్ సల్మాన్‌ఖాన్‌కు మండల పార్టీ అధ్యక్షుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి, నాయకులు మదార్, కాసుల వెంకటేశ్ గౌడ్ తదితరులున్నారు.

## టెక్నాలజీని సమాజ శ్రేయస్సుకు వినియోగించాలి




మాట్లాడుతున్న ఇన్ఫోసిస్ అసోసియేట్ వైస్‌ప్రెసిడెంట్ జగదాంబ

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మారుతున్న టెక్నాలజీకి అనుగుణ ంగా విద్యార్థులు నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఇన్ఫోసిస్ సహాయ ఉపాధ్యక్షురాలు జగదాంబ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత అటనామస్ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి హ్యాకథాన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఐఐఐసీ, ఐఏసీ సౌజన్యంతో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆర్టిట్యూట్ ఇంటలీజెన్స్ ప్రాధాన్యతను వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆర్ఆర్ఎస్ సోల్యూషన్స్ జనరల్ మేనేజర్ టి.దీరజ్‌రెడ్డి, ఈఏఐఈఎస్‌బి డైరక్టర్ ఎం.విజయ్‌కుమార్‌రెడ్డిలు హజరై మాట్లాడారు. విద్యార్థులకు దేశంతో పాటు ప్రపంచంలో అందుతున్న వివిధ రకాల అవకాశాలను తెలియజేశారు. ఈసదస్సులో భాగంగా విద్యార్థులకు రిచ్‌వెబ్‌డవలప్‌మెంట్‌పై పోటీ హ్యాకథాన్ నిర్వహించగా 150 మంది వివిధ కళాశాలలకు చెంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విజేతలకు కళాశాల వైస్‌చైర్మన్ నల్ల ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. హ్యాకథాన్ కన్వీనర్ జనార్ధనరాజు, కోకన్వీనర్ రామేశ్వరయ్య, రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో రేకుల ఇల్లు దగ్ధం



దగ్ధమైన ఇల్లు

**మేడ్చల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రావల్‌కోల్‌లో షార్ట్ సర్క్యూట్‌తో రేకుల ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తల్లారి బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారి ఉదయం తన కూతురి ఇంటికి వెళ్లగా 8 గంటల ప్రాంతంలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ మంటల్లో నూతన ఇంటి నిర్మాణం కోసం దాచిన సుమారుగా 15 లక్షల రూపాయలవరకు నగదు, బీరువాలో దాచుకున్న బంగారం, వెండి దగ్ధమైనట్లు ఆయన తెలియజేశారు. కాగా సంఘటన స్థలాన్నికి పోలీసులు చేసుకుని వివరాలు సేకరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు.

**బొంరాస్‌పేట్,ఏప్రిల్30,ప్రభాతవార్త :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హకీంపేట్‌లో 2001-02వ సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. పాఠశాలలో 21సంవత్సరాల క్రిందట కలిసి చదువుకున్న తమ స్నేహితులను కలవడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు.ఒక్కరిని ఒక్కరు అప్యాయంగా పలుకరించుకోని చదువుతున్న సమయంలో చేసిన అల్లరి తదితర విషయాలను గుర్తుచేసుకుంటూ వారి జీవిత విశేషాలను పంచుకున్నారు.తమ స్నేహితులకు ఎలాంటి అపద వచ్చిన అందరం కలిసికట్టుగా ఉండి అపదలో ఉన్న వారిని ఆదుకుంటామని తెలిపారు.హకీంపేట్లఓ 10వ తరగతి పూర్తిచేసుకోని ఉన్నత చదువులు చదివి వేరువేరు ప్రాంతాల్లో వివిధ రంగాలలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలలో పాటు స్వయం ఉపాధి పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌గౌడ్,రాఘవేందర్ యాదవ్, శ్రీనివాస్,రవీందర్‌యాదవ్, సాయిలు, దామోదర్‌రెడ్డి, సామ్యనాయక్, ప్రభాకర్,వెంకటేష్,పెంటయ్య, శేఖర్ పాల్గొన్నారు.



ఆరాధన మహోత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేత నీలం మధు

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

**రామచంద్రాపురం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణ పరిధిలోని న్యూఎంఐజీ విద్యుత్‌నగర్ కాలనీలో ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ ఆరాధన మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ హాజరై బ్రహ్మేంద్ర స్వామిచిత్ర పటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కాలజ్ఞానాన్ని బోధించిన మహాయోగి వీర బ్రహ్మేంద్రస్వామి అన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు విశ్వకర్మ సంఘం చైర్మన్ కృష్ణమూర్తి చారి, అధ్యక్షులు రవిచారి, ఉపాధ్యక్షులు మధుచారి, శివకుమార్‌చారి, బ్రహ్మచారి, బిక్షమాచారి, వీరేశలింగం చారి, గోపాల్‌చారి, శ్రీనివాస్ చారి, గణేష్, కృష్ణమాచారి, రాజేష్‌చారి, ఎన్ఎంఆర్ యువసేన బాధ్యులు పాల్గొన్నారు.

## కొల్చారంలో మన కీ బాత్ వీక్షణ



మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి శ్రేణులు

**కొల్చారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం శక్తి కేంద్రం ఇంచార్జి దొంకెన మల్లేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సిరిమామిడి కామేశ్వర్‌చారి గృహంలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని టెలివిజన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ ప్రధాన మోది ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్‌గౌడ్, మెదక్ జిల్లా ఐటి కో-కన్వీనర్ చౌరిగారి భాస్కర్, కొల్చారం 50,బ51,052 భూత్‌ల అధ్యక్షులు దొంకెన స్వామి ముదిరాజ్, తమ్మలి సంతోష్ కుమార్, తిమ్మన్న గారి అనిల్‌కుమార్, నాయకులు సార భూమేష్ ముదిరాజ్, పాల్వంచ చక్రధర్ గౌడ్, సిరిమామిడి విశ్వేశ్వర చారి, పాల్వంచ దుర్గా ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు షురూ



తడ్కల్‌లో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన దృశ్యం

**కంగ్టి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ నుంచి ఎడ్ల రేగడి తండా, సర్దార్ తండాల గుండా బోర్గి గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు 2 కోట్ల 13 లక్షల రూపాయలను మంజూరు చేయగా నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంత్రి హరీష్‌రావుతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. ఆదివారం సర్పంచ్ ఎన్ బళిరాం, సర్దార్ తండా సర్పంచ్ సోరియా బాయి తనయుడు బిఆర్ఎస్ నాయకులు రాజేందర్‌లు మరో మారు పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోడ్డు పనులను ప్రారంభించారు.

## ఆలయ నిర్మాణానికి బిజెపి నేత విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందచేస్తున్న బిజెపి నేత రఘువీరరెడ్డి

**కొల్చారం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని కొంగోడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి భారతీయ జనతా పార్టీ నాయకులు రఘువీరరెడ్డి రూ. 20 వేల విరాళంగా అందచేశారు. ఆదివారం ఆలయానికి చేరుకున్న బిజెపి నేత ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు విరాళం అందచేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, వెల్మకన్నె సర్పంచ్ భాజీపేట రాజేందర్, నాయకులు ఎన్నారం యాదగిరి, కొంగోడు బూత్ అధ్యక్షులు వంకజరి ఏగొండ, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సురేష్, హరికృష్ణ, బాలకృష్ణ, గౌడ సంఘం సభ్యులు నారాగౌడ్, యాదగౌడ్, కుమార్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## వాతావరణ శాఖ హెచ్చరించినా పట్టించుకోని ప్రభుత్వం

**-మెదక్ మాజీ ఎమ్మెల్యేశశిధర్‌రెడ్డి**

**పాపన్నపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** వాతావరణ శాఖ హెచ్చరించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు అపార నష్టాలకు గురయ్యారని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిధర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆదివారం పాపన్నపేటలో మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో వర్షాభావం సూచనలు కనిపిస్తున్నాయని ప్రకటించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సరపరా చేసేందుకు సిద్ధంగా ఉంచిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోయి మొలకలు ఎత్తుతున్నాయని, దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు నష్టం వాటిల్లిందని, దీంతో రైతులు ఆర్థికంగా, మానసికగా కష్టనష్టాలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షానికి తడిసిన పంటను కొనుగోలు చేసేలా చూడటంతో పాటు క్షేత్ర స్థాయిలో పంట నష్టం వివరాలను వ్యవసాయం అధికారులతో చేపట్టి రైతులకు ఎకరానికి 10వేల రూపాయల నష్టపరిహారం అందేలా ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సూచించారు.

### నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నర్సాపూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

మే 1న నర్సాపూర్ మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించ నున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, ఐకెపి ఏపిఎం గౌరిశంకర్ లు ఒక సంయుక్త ప్రకటలో తెలిపారు. ఈమేరకు నర్సాపూర్ మండల పరిదిలోని గ్రామాల్లో పిఏసిఎస్ అధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో మరియు ఐకెపి అధ్వర్యంలో మరికొన్ని గ్రామాల్లో ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ మేరకు ఈ కొనుగోలు కేంద్రాల ప్రారంభం కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథుగా పాల్గొని ఆయన చేతుల మీదుగా ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంబిస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి గ్రామాల్లోని నాయకులు, రైతులు పాల్గొనాలని వారు తెలిపారు.

# అవినీతి ఎమ్మెల్యేల పేర్లను ప్రకటించాలి

**జహీరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:**

దళిత బంధు పథకంలో వంద మంది ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారే తప్ప వారి పేర్లను బహిర్గతం చేయాలని ఎంఎస్‌పి సంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ అబ్రహం డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మాతంగి చిరంజీవి మాట్లాడుతూ వంద మంది అవినీతిక పాల్పడుతున్న వారి చిట్ట తన వద్ద ఉందని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించినా ఎమ్మెల్యేలు ఏఒక్కరు ఆ విషయాన్ని ఖండించలేదని విచారం వ్యక్తం చేశారు. కేసిఆర్ వెంటనే ఆ వంద మంది ఎమ్మెల్యేల పేరు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సిఎం కేసిఆర్ వంద మంది ఎమ్మెల్యేల పేర్లు బయట పెట్టకుండటే ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యచరణ ఉంటుందని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉల్లాస్, రాజు, బబ్లూ, సుకుమార్, సురేష్, మహేందర్,ప్రభాకర్, చిన్న, కిషోర్, రజిని, శ్రీను, జైసింగ్, జలీల్, చిలపల్ల శ్రీనివాస్, ముజమ్మీల్ తదితరులు పాల్గొన్నారు.




నిరసన నిర్వహిస్తున్న ఎంఎస్‌పి బాధ్యులు



ఎల్గోయిలో మడివాళ మాచిదేవ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

## ఎల్గోయిలో మడివాళ మాచిదేవ్ విగ్రహావిష్కరణ

**ఝరాసంగం, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామంలో ఆదివారం మడివాళ మాచిదేవ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్, రాంజోల్ రాచయ్యస్వామి, టిపిసిసి నేత వై నరోత్తం, జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, ఝరాసంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, గ్రామ సర్పంచ్ ఓంకార్‌పాటిల్, కాంగ్రెస్ నాయకులు కె భీమయ్య, గోపాల్, రజక సంఘం జిల్లా నాయకులు అల్గోలు బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## బోరంచ ఆలయంలో శ్రీనివాస్‌గౌడ్ పూజలు

**మనూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న శ్రీ నల్లపోచమ్మ తల్లిని పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రహం శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న శ్రీనివాస్‌గౌడ్‌ను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్‌గౌడ్‌కు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## పేద కుటుంబానికి చేయూత

**వర్గల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణానికి చెందిన చెలిమి ఫౌండేషన్ ప్రతినిధులు 49వ కార్యక్రమంలో భాగంగా వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చేయూత అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తునికిఖాల్సా గ్రామానికి చెందిన సుండు రాజు(26) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారిది పేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకున్న తాము వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి రూ.3,500 విలువైన నిత్యావసరసరుకులు, 6,500 నగదును అందించడం జరిగిందని తెలిపారు. అలాగే నాగపురి రమేష్ అదనంగా మరో రూ.5వేల ఆర్థిక సహాయం అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసిదాస్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, నాగపురి రమేష్, టెంట్ నర్సింలు, పెద్దూరి శ్రీనివాస్, చీర్ల యాదగిరి, యాట ఆంజనేయులు, పెద్దిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, భువనగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన నాచగిరి క్షేత్రం



నాచగిరి క్షేత్రంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**వర్గల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో పాటు ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి నిజాభిషేకాలు, కళ్యాణాలు, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్ తదితరులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**-మున్సిపల్ చైర్మన్ ఎన్‌.సి.రాజమౌళి**

**గజ్వేల్, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో గజ్వేల్ ఐఎంఏ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు వేస్తూ అందరికి ఆమోద యోగ్యమైన పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. మేము సైతం సమాజ సేవలో ముందు వరుసలతో ఉంటామని గజ్వేల్ ఐఎంఏ అసోసియేషన్ బృందం ముందుకు రావడం, సరస్వతీ విద్యామందిర్ వేదిక కావడం హర్షణీయమన్నారు. ఐఎంఏ అసోసియేషన్ ద్వారా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణ ప్రముఖ వైద్యుడు డాక్టర్ పెంటాచారి మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్యం అందించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఐఎంఏ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎంఏ.రహీం, ఉప్పల మెట్టయ్య, డాక్టర్ పద్యజ్యోతి, డాక్టర్ నరేష్‌బాబు, రమేష్, సంజయ్, శాంతం, దేశబోయిన నర్సింలు, సందీప్, పంగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్ స్వాధీనం

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్(సిఈఐఆర్) ద్వార పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకోవచ్చని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌కు చెందిన మహిళ స్కూటీపై వెల్తుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ మహేష్ ఆదేశాల మేరకు (సిఈఐఆర్)లో నమోదు చేసుకోగా ఆదివారం ఫోన్ దొరికిన వ్యక్తి సిమ్ కార్డు తీసివేసి తన సిమ్ వేసుకోగా వెబ్‌సైట్ ద్వార వారి వివరాలు తెలుసుకున్న ఎస్ఐ ఆ వ్యక్తి నుండి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫోన్ పోగొట్టుకున్న మహిళ బంధువులకు ఫోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ ఫోన్ ఎవరు పోగొట్టుకున్నా,ఎవరైనా ఎత్తుకెల్లినా వెంటనే డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సిఈఐఆర్.జీవోవీ.ఇన్‌లో పూర్తి వివరాలు నమోదు చేసుకుంటే ఆ ఫోన్‌లో ఎలాంటి సిమ్ కార్డు వేసినా తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. ఈ పోర్టల్‌ను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, ఎంపి

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి, ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మంత్రి తన్నీరు హరీష్‌రావు, మహమూద్ అలీలకు ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లు బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు సయ్యద్ మోమియోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ షో ప్రదర్శన



మన్‌కీ బాత్ 100 ఎపిసోడ్ షో ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు

**నర్సాపూర్, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో ఆదివారం దేశ ప్రదాన మంత్రి మన్ కీ బాత్ 100 వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని నర్సాపూర్ బిజెపి పార్టీ అధ్వర్యంలో నిర్వహించారు. నర్సాపూర్‌లోని అంబెద్కర్ చౌరస్తాలో ప్రదాని నరేంద్ర మోడి మన్‌కీ బాత్ 100 ఎపిసోడ్ షో ను ప్రదర్శించారు. ఈప్రదర్శనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రదాని మన్ కీ బాత్ షో ను తిలకించారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ బిజెపి రాష్ట నాయకులు మురళీయాదవ్, నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, కౌన్సిలర్‌లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజెందర్, ఎరుకలి యాదగిరి. సంగసాని సురేశ్, లతరమేశ్‌యాదవ్, సునీతబాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యఓఉలు నీరుడి చంద్రయ్య, బిజెపి భూతన అధ్యక్షులు, బిజెపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు



: వీరబ్రహ్మేంద్రస్వామి అరాధాన మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని కంచరీ బజార్‌లోగల వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారి అరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.స్వామివారికి అభిషేకం, విశేషపూజలు, స్వామి వ్రతం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మామిడాల దయాకరాచార్యులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు, బీసీ బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ అచార్యులు, అలయ కమిటీ సభ్యులు బిక్షపతిచారి, రవీంద్రచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

**తొగుట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గౌరయ్య, నర్సింలు కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలమేరకు తొగుట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిక్కుడు నవీన్, సిద్ది శ్రీనకర్‌రెడ్డి, ముక్కెర కనకయ్య, రాజనర్సు, విష్ణు, బర్ల నరేష్, అనందం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన జుబేర్‌పాషా

**ములుగు, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** ఆదివారం నూతన సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జుబేర్‌పాషా మాట్లాడుతూ నూతన సచివాలయంకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టడం హర్షణీయమని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఎన్నడూ జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ హయాంలో జరిగిందని పేర్కొన్నారు.



మంత్రి హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జుబేర్‌పాషా

## ఇంద్రకరణ్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కంది, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. 2002-03 విద్యా సంవత్సరంలో 10లో విద్యను ఆర్జించిన విద్యార్థులు అప్పట్లో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, రాజమల్లయ్య, వెంకటరమణ, మాధవరెడ్డి, మెహర్‌బేగం, వెంకటేశం, విష్ణువర్దన్‌రెడ్డి, బక్కప్ప, చంద్రకళలను విద్యార్థులు ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఆదివారంను ఆనందోత్సవాలతో జరుపుకుని అందరు కలిసి భోజనాలు స్వీకరించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన రాజు

**సదాశివపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని నాగ్సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ తమ్ముని కుమారుడి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ దుర్గ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో వైదిక్ డయాగ్నస్టిక్స్ ప్రారంభం

**సదాశివపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** పట్టణంలోని బస్టాండు దగ్గరలో ఆదివారం వైదిక్ డయాగ్నస్టిక్స్ కేంద్రాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ చింత గోపాల్ బిఆర్ఎస్ యువనేత చింత సాయిప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పులిమామిడి రాజు, బిఆర్ఎస్ నాయకులు శమీ, బిట్ల ప్రేమ్‌కుమార్, సలావుద్దీన్, ప్రవీన్‌కుమార్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి 10 శాతం ఆస్తి : శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న విగ్రం శ్రీనివాస్‌గౌడ్

**మనూర్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తన ఆస్తిలో 10శాతం పేదల సంక్షేమానికి కేటాయిస్తా అని పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రం శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఆదివారం బెల్లాపూర్, రాణాపూర్, ముక్తంపూర్ గ్రామాల్లోని నలుగురు నిరుపేద కుటుంబాలకు నెలకు సరపడా నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 90 కుటుంబాలకు ట్రస్ట్‌ద్వార సరుకులను పంపిణి చేస్తున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ గుర్తు చేశారు. తన తండ్రి సర్గీయ రామాగౌడ్ గతంలో నిరుపేదల కుటుంబాల సంక్షేమ కొరకు ఎన్ని కార్యక్రమాలు నిర్వహించారని, అదే స్ఫూర్తితో తాను సైతం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజాగౌడ్, శంకర్‌గౌడ్, రామాగౌడ్, ధానయ్య, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**-పాఠశాలలో సరస్వతి మాత విగ్రహం ఏర్పాటు**

**న్యాల్‌కల్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో 10లో విద్యను ఆర్జించి ఆయా రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు ఆదివారం కుటుంబ సభ్యులు, అప్పటి ఉపాధ్యాయులుతో కలిసి సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముందు పూర్వ విద్యార్థులు సొంత ఖర్చులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన శ్రీసరస్వతి మాత విగ్రహాన్ని బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రారంభించారు. ఈ సందార్బంగా పూర్వ విద్యార్థులు అప్పట్లో విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వచానలు అందుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.


**పాపన్నపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...**



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**పాపన్నపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. 1989-90 విద్యా సంవత్సరంలో 10లో విద్యను అందుకున్న విద్యార్థులు ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం పూర్వ విద్యార్థులు కుటంబ సభ్యులతో చేరుకుని అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను పూలమాలతో,శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. విద్యాను ఆర్జిస్తున్న తరుణంలోని మదుర జ్ఞాపకాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ విఠల్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, కోటయ్య, ఉపాధ్యాయులు జగ్గారెడ్డి, బిచ్చయ్య, సుదర్శన్, ప్రభాకర్, జనార్ధన్, లింగమూర్తి, పూర్వవిద్యార్థులు కల్లేటి సంగమేశ్వర్, పోతేదార్ దుర్గాప్రసాద్, బి కొండరాములు, యు నర్సింలు, రామవరపు వెంకటేశం, టి శ్రీనివాస్, డి అనురాధ, బి మంజుల, కే పద్మ, విజ్ఞాన ప్రసూన్, కె వినోద్, కె అన్నపూర్ణ, శ్రీశైలం, సుదర్శన్‌రావు, వెంకటేశ్వర్‌రాజు, ఏ చంద్రశేఖర్‌అప్ప, డి విఠల్‌రావు, గుణ, కిషన్, కోడుపాక వెంకటేశం, కె మహేందర్‌గౌడ్, ఎండిరజాక్, తడకల యాదగిరి, మల్లంపేట శ్రీనివాస్, బద్దాపురం సంగమేశ్వర్, సయ్యద్ ఆప్రార్ మోయినోద్దిన్, బేతయ్య కృష్ణ, జహీంగీర్, పాండు, పోచయ్య, శర్మన్, దుర్గయ్య, కుర్మ రాములు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించిన తహసీల్దార్



పోచమ్మ ఆలయంలో వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న తారాసింగ్

**మనూర్, ఏప్రిల్‌న 30, ప్రభాతవార్త:** కల్హేర్ మండలం కడపల్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వెంకటేశంయాదవ్ బహుకరించిన వాటర్ ఫిల్టర్‌ను తహసీల్దార్ తారాసింగ్ ఆదివారం ప్రారంభించారు. దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్న దాత వెంకటేశం రూ. 2 లక్షల రూపాయలు వ్యయం చేసి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వాటర్ ఫిల్టర్‌ను బహుకరించగా తహసీల్దార్ తారసింగ్ ప్రారంభించి దాతను ప్రత్యేకంగా అభినందించారు. అందుకు మందు ఆలయంలో ఆర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ వ్యాపారి సత్యనారాయణ, రామ్‌శెట్టి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో రాజు పూజలు

**సదాశివపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** మండలంలోని తాళపల్లి గ్రామంలో కొనసాగుతున్న శ్రీ మల్లకార్జున స్వామి జాతర మహోత్సవాల్లో ఆదివారం పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత పులిమామిడి రాజు పాల్గొన్నారు. జాతర మహోత్సవాలకు హాజరైన రాజును జాతర నిర్వాహకులు సాదరంగా మేళతాళాలతో ఆహ్వానించి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ప్రజలను సల్లగా చూడాలని మల్లికార్జునస్వామిని వేడుకున్నట్లు రాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పిఎంఆర్ యువసేన బాధ్యులు పాల్గొన్నారు.